## ఇంతవరకు పురస్కారం అందుకున్న మహనీయులు

1. బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రిగారు - రాజమహేంద్రి
2. శ్రీ ఉ.వే.ప్ర. అగ్నిహోత్రం రామానుజ తాతాచార్య స్వామివారు, కుంభకోణం
3. శ్రీ ఉ.వే.ప్ర. నావల్‌పాక్కం దేవనాథ తాతాచార్యస్వామివారు, చెన్నై
4. బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి అవధానిగారు, ద్వారకాతిరుమల
5. మైత్రాయిణీ విద్వాంసులు శ్రీరామచంద్ర త్ర్యంబకజోషిగారు, నాసిక్
6. శ్రీ ఉ.వే.ప్ర. ఎ.యస్. వేంకటనాథన్ స్వామివారు - మైసూర్
7. బ్రహ్మశ్రీ శ్రీరామమూర్తి అవధానిగారు - తిరుపతి
8. శ్రీఉ.వే.ప్ర. కృష్ణ రామానుజ తాతాచార్యస్వామిగారు - మైసూర్
9. బ్రహ్మశ్రీ కె. చంద్రశేఖర ఘనపాఠిగారు - తిరుపతి
10. బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనపాఠిగారు - ఇరగవరం
11. బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధరశర్మ ఘనపాఠిగారు - కపిలేశ్వరపురం
12. బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహోత్ర ఘనపాఠిగారు - విజయవాడ
13. బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి - సికింద్రాబాద్
14. బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వేంకటనారాయణ ఘనపాఠిగారు - విజయవాడ
15. బ్రహ్మశ్రీ పరమేశ్వర దీక్షిత్‌గారు - చిదంబరమ్
16. బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రిగారు - రాజమహేంద్రి
17. బ్రహ్మశ్రీ డా॥ ఆర్.కృష్ణమూర్తి శాస్త్రిగారు - చెన్నై
18. శ్రీమాన్ డా॥ పి.రామానుజన్‌స్వామి - బెంగుళూరు
19. ఉ.వే. శ్రీమాన్ కొడిచర్ల పాండురంగాచార్యస్వామి - హైదరాబాద్
20. "ఋగ్వేదరత్నం" ఉ.వే. శ్రీమాన్ కో. కాలమేఘ అయ్యంగార్ స్వామి - తిరుమోగూర్
21. శ్రీమాన్ సందుగుల రాఘవాచార్యస్వామి (ఋగ్వేద సలక్షణ ఘనపాఠి), యాదగిరిగుట్ట
22. బ్రహ్మశ్రీ ఆర్. వెంకట్‌రామన్ గారు (కృష్ణ యజుర్వేద సలక్షణ ఘనపాఠి), సికింద్రాబాద్
23. బ్రహ్మశ్రీ ఎస్. గురునాథ ఘనపాఠి, చెన్నై

---

### వివరములకు

జీవా, శ్రీరామనగరం, ముచ్చింతల్ (గ్రా), పాలమాకుల (పో),
శంషాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా - 509325
☎ 9553549971/72

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే నారాయణాయ నమః  శ్రీమతే రామానుజాయ నమః





శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి

# తిరునక్షత్ర మహోత్సవం

### జీయర్ పురస్కార ప్రదానం

20.10.2017 ఉ॥ 10.00

**20.10.2017 నుండి**



**25.10.2017 వరకు**

శ్రీసీతా-లక్ష్మణ-హనుమత్సమేత శ్రీరామచంద్రస్వామివారి

# సహస్ర కలశాభిషేకం

**25.10.2017**

# శుభాహ్వానం

జీవా ప్రాంగణం - శ్రీరామనగరం, శంషాబాద్

కాశ్యపాన్వయ సంజాతం నారాయణ పదాశ్రితమ్ ।
శ్రీమన్నారాయణం వందే యతీశ్వర శ్రియాజుషమ్ ॥

ప్రియ భగవద్బంధువులారా!

శ్రీభగవద్రామానుజులు పరమ వైదికమైన విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని పెంచి, పోషించి లోకానికి అందించారు. ఆ రామానుజులు అర్చారూపుడైన భగవంతునికి సైతం ఆచార్యులు. ఆచార్యపూర్తి కలిగిన మహాజ్ఞానులు. అందుకే **"తస్మిన్ రామానుజార్యే గురురితి చ పదం భాతి"** అన్నారు పెద్దలు. అలాంటి ఉదారమైన రామానుజసిద్ధాంతాన్ని 20వ శతాబ్దిలో ఉదారంగా ప్రచారం చేసి మనకు నిష్కంటకమైన మార్గాన్ని చూపినవారు ప్రాతఃస్మరణీయులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామివారు.

వారు చూపిన మార్గాన్నే అవలంబించి ఆధ్యాత్మికంగాను, సామాజికంగాను 37 సంవత్సరాల నుండి అహర్నిశం పరిశ్రమించి, ధర్మాన్ని సరళంగా లోకానికి అందిస్తున్నారు మన ఆచార్యులైన శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారు. వారి తిరునక్షత్ర మహోత్సవం తేది 20.10.2017న జరగబోతోంది. దీపావళి శుభసందర్భంగా విభిన్న విశిష్ట కార్యక్రమాలతో అజ్ఞాతజ్ఞాపనం చేసి మనకు జ్ఞానదీపాన్ని వెలిగించి ఇచ్చిన శ్రీస్వామివారికి కృతజ్ఞతలు తెలియచేసుకొందాం.

జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ
జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్
శ్రీమదుభయవేదాన్తాచార్య పీఠం ట్రస్టు
మరియు వికాస తరంగిణి

వేదిక: జీవాప్రాంగణం
శ్రీరామనగరం

## కార్యక్రమ వివరాలు

**అక్టోబర్**

| | |
|---|---|
| 20 | శ్రీశ్రీశ్రీ చిన్న జీయరుస్వామివారి తిరునక్షత్రం. జీయర్ అవార్డు ప్రదానం ఉ॥10 గం॥ల నుండి |
| 21 నుండి 23 | ఉ॥ 10 గం॥ల నుండి శ్రీస్వామివారి ఆరాధ్యదైవం శ్రీకోదండ రామచంద్రస్వామికి లక్ష తులసి పూజ, లక్ష పుష్పార్చన, లక్ష కుంకుమార్చన ప్రతిరోజు సా॥ 6 గం॥లకు సహస్ర దీపార్చన |
| 24 | సహస్ర కలశాభిషేకానికి అంగంగా జరిగే కలశాసాదన, హోమ కార్యక్రమాలు |
| 25 | శ్రీశ్రీశ్రీ స్వామివారి ఆరాధ్యదైవం – శ్రీరామచంద్రస్వామికి సహస్ర కలశ – అభిషేక సమర్పణం |

# జీయర్ పురస్కార సమ్మాన్య పరిచయం



బ్రహ్మశ్రీ పి.బి. మణి అయ్యర్ – కామాక్షిగారి గర్భశుక్తిముక్తామణి అయిన బ్రహ్మశ్రీ పి.బి. విజయరాఘవశాస్త్రి సలక్షణ ఘనపాఠిగారు, 11.10.1952 (నందన – పురటాసి కన్య– పునర్వసు)న జన్మించి, కాంచీపురానికి సమీపానగల వడల్లుప్పై గ్రామాన్ని అలంకరించిన వారు. కాత్యాయనగోత్రులు, కౌశికసూత్రులు అయిన ఈ మహనీయులు, విశిష్టశ్రేణిలో సలక్షణ ఘనాన్తం శుక్ల యజుర్వేదంలోని కాణ్వశాఖలో పరినిష్ఠితులైనారు. కాంచీపురం, చెన్నై, తిరుమల, మొదలైన ప్రదేశాల్లో సాక్షాత్తుగా ఆయా ఆచార్యుల గృహాల్లోనే అంతేవాసిగా నివసించి ఉండి ఆచార్యకృపాపాత్రులై వేదవిద్యా పరినిష్ఠితులైనారు.

బ్రహ్మశ్రీ నరసింహ ఘనపాఠి, శ్రీకుమారస్వామి దీక్షితార్, శ్రీ బాలసుబ్రహ్మణ్య ఘనపాఠి, శ్రీ గణేశ్ శర్మ, శ్రీరామానుజ అయ్యంగార్, శ్రీకృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ ముసిరి వాజపేయ యాజి, శ్రీ వి.విశ్వనాథశర్మ, శ్రీ ఎన్.వి. శివరామకృష్ణ ఘనపాఠి అనే మహనీయులవద్ద వేదశాస్త్రాది విద్యలను అధికరించి కృతకృత్యులైనారు.

వేదాన్త శిరోమణి, వేదాన్త విశారద ఎమ్.ఎ, సాహిత్య ఆచార్య మొదలైన ఉపాధులతోపాటు న్యాయ–మీమాంసా–వ్యాకరణ, వేదభాష్యాల్లో పర్యాప్తమైన విజ్ఞానాన్ని సాధించిన మహనీయులు వీరు.

ఉపనిషత్–పురాణేతిహాస ప్రవచనాల్లో నిష్ణాతులు. ఎన్నోచోట్ల వేదపాఠశాలల్లో కంచి మొదలైన మఠాల్లోను, మద్రపురి సంస్కృత కళాశాలలోను అధ్యాపకులై ఉండి, ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. వివిధ మఠాలచే సత్కరింపబడ్డారు.

"వేదవిద్యావారిధి, వేదవేదాన్త కోవిద, వేదాన్త విశారద, ఆమ్నాయ విద్వన్మణి, వేద శాస్త్ర పయోనిధి" మొదలైన ఎన్నో బిరుదాలు పొందినవారు. ప్రస్తుతం చెన్నైలో నివసించి ఉంటూ తమ వేదవిద్యావైశద్యాన్ని లోకానికి అందిస్తున్న ఈ మహనీయులను జీయర్ పురస్కారంతో సత్కరించి 'సత్కార సమితి'– కృతకృత్యతను భావిస్తోంది.